విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

మార్టేరు లాకులకు మోక్షం ఎప్పుడో?

- పనులు ప్రారంభించి 14 సంవత్సరాలు



విశాలాంధ్ర - పెనుమంట్ర: మార్టేరు (నెగ్గి పూడి) లాకులను బ్రిటిష్ హయాంలో నిర్మించారు. ఈ పురాతన కట్టడం పగుళ్లు ఏర్పడి, శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు 2009వ సంవత్సరంలో ఆర్థిక సంఘం నిధులు రూ.128 కోట్లతో మార్టేరు నుండి మొగల్తూరు వరకు కాలువపై నిర్మాణ పనులు చేపట్టారు. కాంట్రాక్టర్ ఒక స్థాయి వరకు నిర్మించి, దాన్ని మధ్యస్థంగా నిలిపివేశారు. 14 సంవత్సరాల నుండి నేటి వరకు మరల పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ లాక్ పై మార్టేరు నుండి మొగల్తూరు వరకు 52 ,492 ఎకరాలకు, మార్టేరునుండి పెరవలి వరకు 38,508 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కాంట్రాక్టర్‌కు ఇస్తాము అన్న పనులు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ వెనక్కి తగ్గారని ప్రాథమిక సమాచారం. ఈ నేపథ్యంలో నేటి వరకు పనులకు సంబంధించి క్లియరెన్స్ రాకపోవడంతో కొత్త టెండర్లు పిలిచి వేరే వారికి ఇచ్చే అవకాశం లేదని, ఈ సంవత్సరం కూడా పనులు ప్రారంభానికి నోచుకునే అవకాశం లేదని సంబంధిత శాఖ వారు తెలియజేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు, నాయకులు పట్టించుకుని వీటిని అభివృద్ధి పరచాలని స్థానిక రైతాంగం కోరుకుంటున్నారు.

గర్భిణీలకు పోషకాహారం అందజేత

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: మండలంలోని తుక్కులూరు గ్రామంలో ఐసిడిఎస్ సిబ్బంది బుధవారం నిర్వహించిన సర్వేలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నిరుపేద గర్భిణీ స్త్రీలను అంగన్వాడీ సిబ్బంది గుర్తించారు. గురువారం అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ ,బాలింతలకు పోషకాహారం అందజేశారు. ఇటుక బట్టి యజమాని వల్లభనేని రామకృష్ణతో మాట్లాడి బట్టీలలో పనిచేస్తున్న గర్భిణీలకు, ప్రతిరోజు క్యారెట్ జ్యూస్, బీట్రూట్, రాగిపిండి, పాలు, అరటి పండ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని యజమానిని కోరారు.

చలివేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ కే. స్లీవ జోజి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంవద్ద, తహశీల్దార్ కార్యాలయం వద్ద చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మజ్జిగ ప్యాకెట్ లను పంపిణీ చేశారు.వేసవి అంతా ఈ చలి వేంద్రాలను ప్రజలు ఉపయోగించుకోవాలని తహసీల్దార్ కే. స్లీవ జోజీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లు వరలక్ష్మి,రమేష్,వి.ఆర్ ఒ. బాజి తదితరులు పాల్గొన్నారు.

పాతికేళ్ళ నిరీక్షణకు తెరపడింది

విశాలాంధ్ర - లింగపాలెం : 1998లో డీఎస్సీ రాసిన వారిలో ఇద్దరిని లింగపాలెం మండలానికి ఉపాధ్యాయులుగా నియమించారు. వీరిలో గెడ్డం లాజరు లింగపాలెం మండలం భోగోలు. ఈయనను ధర్మాజీగూడెం బీసీ కాలనీ ఎంపీపీ స్కూలుకు, మరొకరు ఏలూరుకు చెందిన మేరీగ్రేస్ దిబ్బగూడెం ఎంపీపీ స్కూలుకు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. వీరిరువురు తమ విధులలో చేరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులుకావాలనే తమ కోరిక పాతికేళ్ళకు నెరవేరిందని, ఇది తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని వీరు పేర్కొన్నారు. తమ సర్వీసు ఎనిమిది ఏళ్ళులోపు ఉందని తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తామని అన్నారు.

ఉద్యాన పంటలపై అవగాహన

విశాలాంధ్ర - లింగపాలెం : ఉద్యాన పంటలు పండించటంలో రైతులు అవగాహన పెంచుకోవాలని బాపట్ల ఉద్యానవన విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త ఉమామహేశ్వరరావు అన్నారు. జీడి తోటలు, ఉద్యాన పంటలపై అన్నపనేనివారిగూడెంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డి.రవీంద్ర, ఉద్యానశాఖ అధికారి లఘుపతి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల రైతులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడితోటల రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర-ఉండి: రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిసిసిబి చైర్మన్, ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహ రాజు అన్నారు. గురువారం ఉండి మండలం యండగండి గ్రామంలో రైతులకు గ్రామ సర్పంచ్ గోగులమండ చిన్న కృష్ణమూర్తి అధ్యక్షతన ఇద్దరు వరి రైతులకు పవర్ టిల్లర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పివిఎల్ నరసింహరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రైతుల సౌకర్యార్థం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు అన్ని ఏర్పాట్లు రైతు భరోసా కేంద్రాల నుంచే అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు టమటమాల గోపాలకృష్ణ, వేగేశ్న వేణు, ఎం.రామరాజు, హరిబాబు, రాము, గ్రామ వ్యవసాయ సహాయకులు మేఘన, రైతులు పాల్గొన్నారు.

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన గంజిమాల దేవి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాపరెడ్డిని గురువారం రాజమండ్రిలో నూతనంగా ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ మెంబర్ గా నియమితులైన కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గంజి మాల దేవి మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ప్రతాపరెడ్డి గంజి మాల దేవిని దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ పార్టీ పెద్దలు, ముఖ్యమంత్రి జగన్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈమెతోపాటుగా ఈమె భర్త కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజి మాల రామారావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ కే బాజీ పాల్గొన్నారు.

వారంలోగా రబీ ధాన్యం కొనుగోలు

రవాణాశాఖా మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర-ఏలూరు: రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారంలోగా ప్రారంభించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పేదలందరికీ ఇళ్ళు , జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, నాడు - నేడు, గ్రామీణ నీటిపారుదల, పారిశుధ్యం, వేసవి కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయం, అనుబంధ శాఖలు, పౌరసరఫరాలు, ధాన్యం సేకరణ, ఆరోగ్యం, గడపకు గడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రానున్న రబీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్స్ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా పరీక్షల కిట్లు సిద్ధం చేసి కోవిడ్ టెస్టులు పెంచాలన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం కింద ఇంతవరకు 87 వేల మందికి ఇళు మంజూరు చేశామన్నారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పిస్తున్నామని, జలకళ పథకంలో 6 వేల 569 బోర్లు లక్ష్యానికి ,గాను ఇంతవరకు 1651 బోర్లు ఏర్పాటు చేసినట్టు వివరించారు. శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జి ఏలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో పేదలందరికీ ఇళ్ళ పథకం కింద కేటాయించిన ఇళ్ళ స్థలాలకు సంబంధించి కోర్టులలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాసన మండలి సభ్యులు ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాగునీటి వనరులు కలుషితం కాకుండా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందులు చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ పెదపాడు మండలంలో కృష్ణా కెనాల్ ద్వారా కలుషిత నీరు సరఫరా కాకుండా చూడాలన్నారు. కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ కలిదిండి లేబెట్ లో రూ.96 లక్షల తో రోడ్ల నిర్మాణం పూర్తి చేయవలసి ఉందని, లేబెట్ లను మెరక చేయవలసి ఉందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని కోరారు. నూజి వీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా మామిడి పంట దెబ్బతిన్నదని, మామిడి పంట దిగుబడి, నాణ్యతలో కూడా మార్పు రావడంతో మామిడి రైతులు నష్టపోతున్నారని, వీరిని పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ ధాన్యం సేకరణలో సంచులు, లారీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ రబీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారం రోజులలో ప్రారంభిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, జిల్లాఎస్ పి మేరీ ప్రశాంతి, డి ఆర్ ఓ ఏ .వి. ఎన్ .ఎస్. మూర్తి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

బీజేపీకి చరమగీతం పాడుదాం

విశాలాంధ్ర తాడేపల్లిగూడెం : బీజేపీని గద్దె దించుదాం- దేశాన్ని కాపాడుకుందాం అంటూ ఈనెల 14 నుంచి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరీ పాదయాత్రలను విజయవంతంచేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లిగూడెం కపర్ది భవన్ లో జరిగిన సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ, మండల సమితి సమావేశంలో భీమారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాల ఫలితంగా దేశంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశ సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ,అంబానీలకు దోచిపెడుతూ దేశానికి తీరని ద్రోహం చేస్తున్నారన్నారు.గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. మైనారిటీలకు భరోసా కల్పించడం పోయి వారిని దేశంలో లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు. ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచార పాదయాత్రలను తాడేపల్లిగూడెం పట్టణం, మండలాల్లో జయప్రదంగా చేయాలని ప్రతి గ్రామంలోనూ ప్రచారం చేయాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి మోడీ చేస్తున్న ద్రోహం ఇంతా అంతా కాదన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ కూడా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలని అన్నారు. వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీపీఐ పట్టణ సమితి సభ్యురాలు వద్దాది మేరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ, పార్టీ నాయకులు అల్లం రాము,తాటికొండ గంగాభవాని, దాస్యం రాము,ఉయ్యూరి సత్యనారాయణ,అల్లం నరేంద్ర,రావూరి బాబి,ఎన్. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారభేరి జయప్రదం చేయండి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: ఈనెల 14వ తేదీ 30వ తేదీ వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ పట్టణ కార్యాలయంలో ప్రచార బేరి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పి ఇప్పుడు మొండి చెయ్యి చూపిస్తుందన్నారు.మరో ప్రక్క జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి లేదని,ఎంత సేపు అప్పులు చేసి ఉచిత పథకాలు కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్ ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకటేశ్వర రావు, గొలిమే బాలయేసు,లక్ష్మణ,కట్టా శీనయ్య,సాయం శ్రీను, దొంతు రాంపండు, ద్రాక్షారపు రామ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కాలేజీలో అంబేద్కర్ జయంతి వేడుకలు



విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు శ్రీఅద్దేపల్లి సత్య నారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు గురువారం ఎన్.ఎస్.ఎస్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, తెలుగు విభాగాధిపతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. సుబ్బలక్ష్మి సమన్వయకర్తగా వ్యవహరించారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, ప్రతి విద్యార్థి ఉన్నత విద్యావంతుడు కావాలని ఆకాంక్షించారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి టి.కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఓటుహక్కు రాజ్యాంగం మనకు కల్పించిందని, దాని ద్వారా మనం పాలకులను ఎన్నుకోగలుగుతున్నామన్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ అంబేద్కర్ లా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఆయన మార్గాన్ని అనుసరిస్తూ తోటివారికి సహాయపడాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, పార్థసారధి, డాక్టర్ విజయలక్ష్మి, మన్మథరావు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - వేలేరుపాడు : రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా వ్యవ హరిస్తూ గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నాయని పలు గిరిజన సంఘాల నాయకులు వాపోయారు.బోయ, వాల్మీకీ కులాలను గిరిజన తెగల్లో కలపటాన్ని వ్యతిరేకిస్తూ, పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ మహాగర్జన సభను గురువారం వేలేరుపాడులో నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ క్రీడా ప్రాంగణం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొమ్ముడోలు కొయ్యులతో డాన్స్ చేస్తూ భారీ ర్యాలీ చేశారు. వివిధ గిరిజన సంఘాల నాయకులైన కారం దారయ్య, మడివి దుర్గారావు, సోడే సీతారామయ్య బంధం ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ మీడియం బాబురావు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకులను రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పందాతోనే ఓట్ల కోసం ఎస్టీ జాబితాలో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెగల జీవన విధానానికి, కులాల జీవన విధానానికి చాలా వ్యత్యాసం ఉందని అయినప్పటికీ గత, ప్రస్తుత ప్రభుత్వాలు తెగల్లో కలపడం దుర్మార్గ చర్య అన్నారు. అనంతరం ఏఎస్పి రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ మూర్రం వీరభద్రంలు మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం జరుగుతున్న గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఈ సభకు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి ధర్మల రమేష్, జడ్పిటిసి గుజ్జ రామలక్ష్మి, సర్పంచులు పిట్టా ప్రసాద్, కట్టి ఉదయ్,ఎస్పీ జిల్లా నాయకులు కణితి మధు, కే సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఆర్థిక, సాంఘిక, అసమానతలను తొలగించడంపై దృష్టి సారించాలి

- కేరళ విశ్రాంతి ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర - గణపవరం: దేశంలో పెరుగుతున్న ఆర్థిక, సాంఘిక అసమానతలను తొలగించడంపై వెంటనే దృష్టిసారించాల్సి ఉందని కేరళ విశ్రాంత ఐ. ఏ. ఎస్. అధికారి బండ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో “సామాజిక అంశాలు - అధ్యయనం - ఆచరణ” అంశపై జరిగిన సదస్సులో శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా ఇంటర్నల్ క్వాలిటీ అష్యూ రెన్స్ విభాగం ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు.ఒక శాతం సంపన్నుల చేతిలో 43 శాతం సంపద పోగుపడుతోందని , 50 శాతం ప్రజలకు 2.3 శాతం సంపద మాత్రమే చేరుతున్నదని , అదే సమయంలో 10 శాతంగా ఉన్న అత్యంత సంపన్నులైన వారినుండి 4 శాతం జీఎస్టీ వసూలు కాగా ,అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల నుండి 64 శాతం జి ఎస్టీ వసూలు అవుతోందని వివరించారు.ఈ అసమానతలు దేశంలో తీవ్ర సమస్యలకు దారితీస్తున్నాయని శ్రీనివాస్ అన్నారు.ప్రముఖ సామాజికవేత్త, “దారిదీపం” పత్రికా సంపాదకుడు డి.వి.వి.ఎస్. వర్మ మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టూ సమాజంలో కనిపించే జీవన వాస్తవాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్ మాట్లాడుతూ సంచలనాలకోసం మీడియాలో చెడుకు లభిస్తున్న ప్రాచుర్యం చూసి సమాజంలో మంచిలేదనే భావనకు రావద్దని హితవు పలికారు. అత్యధిక ప్రజానీకం నీతి మంతులేనని, కష్టాల్లో ఉన్నవారికి సాయపడే ఔదార్యం ఉన్నవారేనని సోమసుందర్ అన్నారు.సానుకూల దృక్పథంతో విద్యార్థులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు అమలులో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి. మధురాజు ఐ.క్యు.ఏ.సి. కన్వీనర్ డా.టి. అక్కిరాజు , మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ డాక్టర్ కే.స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను హరిస్తే సహించం

విశాలాంధ్ర-చాట్రాయి: జిల్లావ్యాప్తంగా ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరైనా బాలల హక్కులను హరిస్తే సహించేది లేదని చైల్డ్ రైట్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సూర్య చక్రవేణి హెచ్చరించారు. నూజివీడులో గడచిన రెండు రోజులుగా బాల కార్మికుల సమస్యలపై అధికారుల బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుండి కూడా మన జిల్లాలో అనేక చోట్ల వలస కార్మికులు వస్తున్నారని వారితో పని చేయించుకునే యాజమాన్యాలు వారికి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలింతలు ,గర్భిణీ స్త్రీలు పసిపిల్లలకు పౌష్టికాహారాన్ని ఇచ్చే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. తవమాఖ ద్వారా వివిధ రూపాలలో వివిధ విభాగాలలో తాము సమాజశ్రేయ స్సుకై పయనిస్తున్నామన్నారు.ఎక్కడ సమస్యలు తమదృష్టికి అక్కడ కు వెళ్తామని కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రచార భేరీ యాత్ర

విశాలాంధ్ర-టి నరసాపురం: కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 14వ తేదీనుంచి 23వ తేదీ వరకు ప్రచార భేరీ యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఐ, సిపిఎం కార్యదర్శులు సాకా గంగరాజు, తుమ్మల సత్యనారాయణలు సంయుక్తంగా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార భేరీ యాత్ర 14 వ తేదీన టి నరసాపురంలో ప్రారంభమై కృష్ణాపురం, మక్కిన వారి గూడెం, మర్రిగూడెం గ్రామాల మీదుగా సాగుతుందని వారు తెలిపారు.

రోడ్ షోకు తరలివెళ్లిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కలిదిండి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో నిర్వహిస్తున్న రోడ్డు షోకు కలిదిండి మండల టిడిపి పార్టీ నాయకులు, అభిమానులు ర్యాలీగా తరలి వెళ్లారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు బైక్ ర్యాలీ చేసుకుంటూ కలిదిండి సెంటర్‌కు వచ్చి కలిదిండి నుండి గుడివాడకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, అంద్రాజు శ్రీనివాస్,టిడిపి నాయకులు అభిమానులు తరలి వెళ్లారు.

రాజ్యాంగ హక్కుల్ని హరిస్తున్న మోదీ ప్రభుత్వం

సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

విశాలాంధ్ర - గణపవరం: ఆనాడు తెల్ల దొరలను తరిమికొట్టి పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులను మోదీ ప్రభుత్వం హరించడం అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కం శెట్టి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేస్తారు. బిజెపిని సాగనంపుదాం దేశాన్ని రక్షించుకుందాం అంటూ సిపిఎం, సిపిఐ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 14 నుండి 30 వరకు ప్రచార బేరి కార్యక్రమాన్ని గణపవరం మండలం కామట్లపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ కార్పొరేట్లకు వరాలు కురిపిస్తున్నాడని విమర్శించారు. 75 సంవత్సరాల క్రితం అనేక త్యాగమూర్తుల స్ఫూర్తితో రాజ్యాంగంలో పొందుపరచుకున్న ప్రజాస్వామ్య, లౌకిక తత్వం సామాజిక న్యాయం వంటి విలువలను ఈ ప్రభుత్వం కాల రాస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే కార్యక్రమా లకు ప్రజలందరూ మద్దతును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నరాల శెట్టిరామకృష్ణ, మేడిశెట్టి పెంటారావు, సొడదాసి సంజీవరావు, గుత్తుల శ్రీనివాస్, జి రాఘవ, మీసాల సాదు, తదితరులు పాల్గొన్నారు.

విత్తన కంపెనీలు రైతులతో లిఖితపూర్వక ఒప్పందాలు చేసుకోవాలి

విశాలాంధ్ర-చింతలపూడి: విత్తన కంపెనీలు రైతులతో లిఖిత పూర్వకమైన ఒప్పందాలు జరిగే టట్టు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ పట్టణ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ కావేరి , క్రిస్టల్, పయనీర్ వసుధ, తదితర విత్తన కంపెనీలు మొక్కజొన్న, వరి, పత్తి తదితర విత్తనాలను ఉత్పత్తి చేసేందుకు రైతులతో మౌఖిక ఒప్పందం ద్వారా సాగు చేస్తున్నారని తెలిపారు. లిఖితపూర్వకమైన ఒప్పందాలు లేని కారణంగా కంపెనీ చెప్పిన ప్రకారం దిగుబడి రాకపోవడం చేత నష్టపరిహారం పొందాలంటే రైతులకు కష్టంగా మారిందన్నారు. విత్తన సాగుకు చింతలపూడి, జంగారెడ్డిగూడెం, నూజివీడు అనుకూలమైన ప్రాంతాలని తెలిపారు. విత్తన సాగులో 90 శాతం కౌలు రైతులే ఉన్నార న్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీ రైతు సంఘం చింతలపూడి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె కాలేషా, దొంత కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్,తొర్లపాటి బాబు తదితరులు ఉన్నారు.

మోదీని గద్దె దింపండి

విశాలాంధ్ర-చింతలపూడి: మోదీని గద్దె దింపండని, దేశాన్ని కాపాడండని, కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానా లపై ఈనెల 14 నుండి 30 వరకు జరిగే ప్రచార బేరి కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సిపిఎం మండల కన్వీనర్ ఆర్ వి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ప్రచార బేరి గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురవయ్య, సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈనెల 14 నుండి 14వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై జరిగే ప్రచార భేరీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ప్రచార బేరి ప్రారంభిస్తామని 17, 18 తేదీలలో చింతలపూడి పట్టణంలో 21 తేదీన టీ నర్సాపురం మండలంలో 22వ తేదీ చింతలపూడి మండలంలో 23వ తేదీ లింగపాలెం మండలంలో ప్రచారబేరి యాత్రను కొనసాగిస్తామని అనంతరం చింతలపూడి పట్టణంలో బహిరంగ సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్, మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ, ఎస్.కె కాలేషా , ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య,సిపిఎం నాయకులు ఎస్. సూర్యకుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

17న టిడ్కో భవన సదుపాయం వద్ద దీక్ష

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈనెల 17 న స్థానిక పోణంగిలోని టిడ్కో భవన సముదాయం వద్ద దీక్ష చేపడుతున్నట్లు టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తెలిపారు. బుధవారం స్థానిక 3వ డివిజన్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, మాజీ కార్పొరేటర్ జాలా సుమతి బాలాజీ, ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలపై ఆర్థిక భారాలు మోపిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను కట్టడి చేయటానికి పోలీసు శాఖను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఏఎంసీ మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్,నగర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జింజు మోజేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై గొయ్యి పూడ్చివేత

- విశాలాంధ్ర కథనానికి స్పందన



విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలోని శివాలయం సమీపంలో ప్రధాన రహదారిపై గొయ్యి ప్రమాద కరంగా ఉందని విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై రహదారుల శాఖ అధికారులు స్పందించారు. ఈ గొయ్యిని పూడ్చే పనులు చేపట్టారు. డ్రెయిన్ లేకపోవటం వల్ల ఈ ప్రాంతంలోని నివాసాలలో వినియోగించుకుంటున్న నీరు రహదారిపై నిల్వ ఉండి గొయ్యిపడింది. ప్రజలు వినియోగించే నీరు రోడ్డుపై రాకుండా కచ్చా డ్రెయిన్ తవ్వారు. గోతిని మట్టితో పూడ్చారు. దీనివల్ల వాహన చోదకులు ఊరట చెందారు. అయితే పక్కా ఈ ప్రాంతంలో సిమెంట్ రహదారిని నిర్మించాలని కోరుతున్నారు. ఇక్కడ జరిగిన మరమ్మతులకు పంచాయతీ వార్డు మెంబర్ పాతూరు శ్రీను(స్వామి) రహదారుల శాఖ సిబ్బందికి సహకరించారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం



విశాలాంధ్ర-కామవరపుకోట : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిలదీసే సమయం ఆసన్నమైందని కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. మతోన్మాద బిజెపిని సాగనంపాలి, దేశాన్ని కాపాడుకుందాం అని ఏప్రిల్ 14 నుండి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర గురువారం కామవరపుకోట అన్నపూర్ణ రైస్ మిల్ ఆవరణలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం దుర్గారావు, చలమల శ్రీనివాసరావు, బీవీ రాఘవులు, బాలిన రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం వల్లూరు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఉంగుటూరు నియోజవర్గ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు నిర్వహించారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. నిస్వార్థంగా సేవ చేసేది పవన్ కళ్యాణ్ మాత్రమేనని అన్నారు. తన సొంత డబ్బుని చనిపోయిన పేద రైతుల కుటుంబాలకు ఇచ్చి ఆదుకుంటున్నారని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రజా సమస్యలపై పోరాటానికి జనసేన ఎప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి జి రత్తయ్య, వీర మహిళలు అంబటి మాధవి, నిమ్మల మౌనిక, జనసేన నాయకులు తోట పవన్, తానేటి జోగేశ్వరరావు, పంది రాంబాబు, సూరత్తుల అయ్యప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండవీటి వీరభద్రరావు, దాసరి బాలు, కుడిపూడి దుర్గాప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి కొప్పర్తి అయ్యప్ప, మీసాల రమేష్, జి దుర్గరాజు, కొండా దుర్గారావు, కవల శివరామకృష్ణ, కసిలంక కోటేశ్వరరావు ,హనుమంత రావు, కొండవీటి హనుమ, తదితరులు పాల్గొన్నారు.

16న గౌడ సంఘం ముఖ్యుల సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: గౌడ గర్జన మహాసభ జరగనున్న నేపథ్యంలో ఈ నెల 16న ఏలూరులోని ఆర్ఆర్ పేట కస్తూరి వారి వీధిలో గల నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో గౌడ సంఘం ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టి బొమ్మ రంగారావు తెలిపారు. గురువారం స్థానిక అశోక్ నగర్ లో గల దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి క్యాంపు కార్యాలయంలో గౌడ ప్రతినిధులు అబ్బయ్య చౌదరిని కలిసి గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం నిమిత్తం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ ప్రతినిధి బృందంలో కాగిత అచ్యుత పూలే, మేకా లక్ష్మణరావు, పి పి ఎస్ చంద్ర రావు, బెజవాడ నరసింహం, పి పి ఎస్ గిరిబాబు, బైగాని తేజ, పంది రాజా తదితరులు ఉన్నారు.

ఎస్ఎ పేట గ్రామ పాఠశాలలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ఫౌండేషన్ ప్లస్ పాఠశాల, సింహాద్రి అప్పారావుపేటలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మక్కె వేణుగోపాలరావు ఘనంగా నిర్వహించారు. అణగారిన, పీడిత వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోశారని తెలిపారు. అంబేద్కర్ జ్ఞానానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఎలీషా, ఎస్ పుష్ప రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన ఆళ్లకృష్ణ మోహన్ కుమార్తె లలిత, ట్యానీ వివాహ వేడుకల్లో గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు, జనసేన నాయకులు వంగ రఘు, తోట పవన్, కందులపాటి సత్యనారాయణ, పంది రాంబాబు, తానేటి జోగేశ్వరరావు,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర - కలిదిండి: 10 వ తరగతి పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్ హాజర్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కె. నరేష్ కుమార్ గురువారం తెలిపారు. మండలంలో 5 సెంటర్ లలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల నందు 1069 మంది విద్యార్థులకు 1052 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అన్నారు. అరుతెగలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నలుగురు విద్యార్థులు, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ సెంటర్ నందు ఆరుగురు విద్యార్థులు, బి సెంటర్ నందు విద్యార్థులు ఇద్దరు విద్యార్థులు, భాస్కర రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు గైర్ హాజర్ అయ్యారని తెలిపారు.

ముసునూరులో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర -ముసునూరు: మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగన్ అంటూ గురువారం మండలంలోని ముసునూరు హరిజనవాడలో మాజీ సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి కార్యకర్తలు, గృహసారధులు, వాలంటీర్లు ,కన్వీనర్లు,వార్డు సభ్యులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగన్ అంటూ ఇంటింటికి వెళ్లి సమస్యలు అడుగుతూ ఇంటికి స్టిక్కర్లు అంటించారు.

నేడు నూజివీడుకు చంద్రబాబు

విశాలాంధ్ర- ముసునూరు: శుక్రవారం నూజివీడులో జరగనున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర తెలుగుయువత ఆర్గనై జిం గ్ సేక్రటరీ గద్దే రఘుబాబు ముసునూరు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ,అభి .మానులకు నూజివీడులో జరగనున్న ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ గృహాల బిల్లు చెల్లించని జగన్ సర్కార్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలలో పేదల కలల సాకారం చేసి ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులను జగన్ సర్కార్ చెల్లించకపోవడం నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని లొల్ల అంకంపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే సుమారు 1400 కుటుంబాలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. పెండింగ్ బిల్లులే చెల్లించని ముఖ్యమంత్రి జగన్ కొత్త గృహాల ఏం పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఈ నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహాలు చేతి వేళ్ళ మీద లెక్కపెట్టెనన్ని మాత్రమే నిర్మించారని అన్నారు. ఇసుక లభ్యత లేక పేదలు ఇల్లు నిర్మించుకోవడం కష్టంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరు నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, సర్పంచ్ ముత్తబత్తుల రాజు, నాయకులు కుదప కృష్ణమూర్తి, పాలంగి రవిచంద్ర, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జి, బూత్ ఇన్‌చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిని చెప్పడానికే గడపగడపకు

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఇప్పటివరకు ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించి, మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించడమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశమని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కాట్రేనికోన పంచాయతి సచివాలయం-2 వెల్లపాలెం, రామస్వామి తోట, బత్తిన సుబ్బారావు కాలనీలలో మూడో రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటా వెళ్లి ప్రజలను పలకరించారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులను వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ పాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్పీటీసీ నేల కిషోర్ కుమార్, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, మండల కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, కుండలేశ్వరం ఎంపీటీసీ అక్కల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో గురువారం ఐదో రోజు సైన్స్ పరీక్ష మూడు సెంటర్లో పదో తరగతి పరీక్షలకు 476 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు హాజరైనట్లు 16 మంది విద్యార్థులు గైరా హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వి. ఖాదర్ బాబు తెలిపారు. చాగల్లు జిల్లా పరిషత్ 195 విద్యార్థుల గాను 2 గైర్హాజరు అన్నట్లు 193 మంది హాజరైనట్లు మార్కుడపాడు సెంటర్లో 126మంది విద్యార్థులకు గాను 120 హాజరై 6 విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఊన గట్ల సెంటర్లో 155 విద్యార్థులకు 147 మంది హాజరైనట్లు 8 గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు.

సర్వేరాళ్ళపై పర్యవేక్షణ

విశాలాంధ్ర-దేవరపల్లి: జగనన్న భూమి హక్కు కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు ఆర్డీవో ఎస్ మల్లిబాబు దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో సర్వే రాళ్లు నాటే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ కొవ్వూరు రెవిన్యూ డివిజన్లో 9 మండలాల్లో రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు ప్రతి రైతు విధిగా తమ వ్యవసాయ క్షేత్రానికి వచ్చి దగ్గర ఉండి సర్వే రాళ్లు వేయించుకోవాలని కోరారు సరిహద్దు వివాదాలు రాకుండా ప్రభుత్వమే ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కొవ్వూరు రెవెన్యూ డివిజన్లో 8182 సర్వే రాళ్లు వేయవలసి ఉండగా ఇప్పటివరకు 8405 రాళ్ళ వేసినట్టు తెలిపారు. మిగిలినవి వెంటనే వేయాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. 11 గ్రామాలలో రీ సర్వే పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె.వి రామకృష్ణ, సర్వేయర్ వి. కృష్ణ కుమార్, ఆర్ ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాష్ట్ర తెదేపా అధ్యక్షుడిని కలిసిన కొవ్వూరు నాయకులు

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు అచ్చెనాయుడు ను కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ పార్టీ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్ కలిశారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం లోని పార్టీ పరిస్థితిని వివరించారు. ఓటర్ల జాబితాల పరిశీలన, పార్టీ సభ్యత్వాలు, రాష్ట్రానికి ఇదేం కర్మ అధ్యక్షుడు దాయన రామకృష్ణ ,కొవ్వూరు మండల అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు నామన పరమేశ్ ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజవర్గ పార్టీ కార్యక్రమాలపై సమీక్షించారు. ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, బూత్ హౌస్ మ్యాపింగ్ గురించి, సభ్యత్వాల గురించి, ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం గురించి సమీక్షించారు.

నగదు సాయం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా శంఖవరం మండలం జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కురందాసు వెంకటరమణ, ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామానికి చెందిన గదుల సూరిబాబు ఇటీవల అకాలంగా మరణించారు. ఈ సందర్భంగా కురందాసు, గదుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి అనంతరం ఆ కుటుంబాలకు నగదు సహాయం చేసిన ఉభయ గోదావరి జిల్లాల యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు,ప్రత్తిపాడు నియోజకవర్గం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొంప శివకుమార్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. జి కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఈగల దేవుళ్ళు మాతృమూర్తి అకాలంగా మరణించిన కారణంగా దేవుళ్ళు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉభయగోదావరి జిల్లాల యాదవ్ హక్కుల పోరాట సమితి వైస్ ప్రెసిడెంట్ మరియు కిర్లంపూడి మండలం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నైదాన రఘు, బీసీ నాయకులు బర్ల లోవరాజు, సారిపల్లి రమేష్, కోన గంగాధర్, ఇసరపు సురేష్, నక్క బాబ్జి, బోట్ట సతీష్, పల్లా రామకృష్ణ తదితరులు పరామర్శించారు.

బాలరాజు కుటుంబానికి చినరాజప్ప పరామర్శ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి విశ్రాంతి ఉద్యోగిగా ఉన్న సింగంపల్లి బాలరాజు ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందడంతో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప గురువారం సామర్లకోట సత్యనారాయణపురంలో ఉన్న బాలరాజు నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చినరాజప్ప వెంట అడబాల కుమారస్వామి, కౌన్సిలర్ బలుసు వాసు, తెలుగుదేశం పార్టీ నాయకుడు పడాల వీరబాబు తదితరులు ఉన్నారు.

సమసమాజ స్థాపనకు టీడీపీ కృషి

విశాలాంధ్ర - గోపాలపురం : సమ సమాజ స్థాపన కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో టీడీపీకి చెందిన సీనియర్ నాయకుడు చలవాడ ప్రసాదు ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు అధ్యక్షతన బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఇమ్మణ్ణి రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసంఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని తెలిపారు. .ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, నున్నవెంకట మోహనరావు, మేణ్ణి రత్నాజీ, దేవరపల్లి, ద్వారకాతిరుమల మండ లాధ్యక్షులు ఆంద్రుఅనిల్, లంకా సత్తి పండు, వడ్లమూడి రమేష్, జేష్ఠ శ్రీధర్, నందమూరి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సిమెంటు అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గొల్లగూడెంలో గల భారతీయ వికలాంగులు వృద్ధాశ్రమానికి 100 బస్తాల సిమెంట్ ను దేవరపల్లి పావని ఎంటర్ప్రైజెస్ అధినేత బల్ల సూర్య చక్రం అందజేశారు సూర్య చక్రం కుమార్తె కుమారులు ఉమేష్ సత్య కుమార్, జితేష్ శ్రీ సూర్య జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధులకు. వికలాంగులకు పండ్లు. స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పావని ఎంటర్ప్రైజెస్ అధినేత సూర్యచక్రం మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆనందంగా ఉందని అన్నారు వంద బస్తాలు సిమెంట్ విరాళంగా ఇచ్చిన దాతలను ఆశ్రమం నిర్వాహకుడు కాగిత భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్ల వినోద్ కుమార్, కటకం శెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ ప్లాంట్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర -కొవ్వూరు : సీతంపేట,విజ్జేశ్వరం వద్ద ఉన్న జి టి పి ఎస్ పవర్ ప్లాంట్ గత ఐదు నెలలుగా మూతపడింది ఉద్యోగస్తులు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా యాజమాన్యం పట్టించుకోవడంలేదని కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అరిగెల అరుణ్ కుమారి విమర్శించారు. కుటుంబ సభ్యులతో సహా గేటు ముందు ప్రతిరోజు ధర్నా నిర్వహిస్తున్నారని, యాజమాన్యం వీరికి రావాల్సిన బకాయిలు చెల్లించక తీవ్ర ఇబ్బందులను గురిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వీరికి సంఘీభావంగా వీరి పోరాటానికి మద్దతుగా నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌చార్జిలు పెద్దిరెడ్డి సుబ్బారావు, అరిగెల అరుణ కుమారి ఆధ్వర్యంలో ఉద్యోగస్తులకు మద్దతుగా గురువారం ధర్నా నిర్వహించారు. తక్షణమే ఉద్యోగస్తులకు రావలసిన బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించాలని, అలా చెల్లించని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రమైన ఉద్యమం చేపడతామని యాజమాన్యానికి హెచ్చరిక జారీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వకా కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హిరాలాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం సాయిబాబా కొవ్వూరు పట్టణ అధ్యక్షులు గంధం బాబ్జి, ఉషారాణి మహమ్మద్ అన్వర్ ఖాన్ కాసిం, జిల్లా కార్యదర్శి పేచ్చేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ వేసవిలో నీటి ఎద్దడి నివారణకు నగర పాలక సంస్థ చర్యలు చేపట్టాలని, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నగర సమితిల ఆధ్వర్యంలో గురువారం చలపల్లి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్, సహాయ కార్యదర్శి ఏ.చందు, బి.సుధీర్, నగర నాయకులు ఇ.అయ్యప్ప, జగదీష్, ఎస్.కిషోర్, కె.శివ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చీకటి సైదారావు, నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కాళ్ల విజయ్, నాయకులు పాశం ఆంజనేయులు, లాల్ మోహన్, ఐ.ఆంజనేయులు, లంకే సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్6 ప్రమాణాల కోసం ఉత్పత్తి శ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటర్స్

విశాలాంధ్ర-రాజమండ్రి: ఇసుజు మోటర్స్ ఇండియా తమ మొత్తం శ్రేణి పికప్ వాహనాలు ఎస్‌యువీలను ఆధునీకరించడంతో పాటుగా నూతన బీఎస్ 6 ఫేజ్ 2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను సమూలంగా ఆధునీకరించడంతో పాటుగా ఎంపిక చేసిన మోడల్స్‌కు నూతన ఫీచర్లను జోడించింది. ఈ ఉత్పత్తులు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం, సమర్థత మరియు ఉద్గార ప్రమాణాలను అందిస్తాయి. ఇసుజు డి మాక్స్ వి క్రాస్ జెడ్ ఫోర్ ఎక్స్ టూ ఏ టీ వేరియంట్ ఇప్పుడు తమ శైలిని మరింతగా పెంచుకుంది. ప్రకాశవంతమైన నూతన రంగు వెలెన్సియా ఆరెంజ్‌ను వ్యక్తిగత వాహన శ్రేణి కలర్ ప్యాలెట్‌కు జోడించారు.ఇసుజు డీ మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్ క్యాబ్ మోడల్స్‌లో (యాక్టివ్ సెలెక్టివ్ క్యాటలిస్ట్ రిడక్షన్) ఉంది. దీనిని ఆఫ్టర్ ట్రీట్‌మెంట్ డివైజెస్ సెట్‌కు జోడించారు. దీనిలో ఎల్ ఎన్ టి కూడా ఉంటాయి. ఇవి ప్రభావవంతంగా ఉద్గార వాయువులు మరియు పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం)ను నిర్వహిస్తాయి. ఇసుజు డీ మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్ క్యాబ్ మాత్రమే ఈ విభాగంలో ఎలక్ట్రానికల్ నియంత్రించబడిన హాట్ మరియు కోల్డ్ ఈజీఆర్ (ఎగ్జాస్ట్ గ్యాస్ రీసర్క్యులేషన్)ను ఆప్టిమల్ ట్రీట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కోసం కలిగిన వాహనాలుగా నిలిచాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

జనసేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి

విశాలాంధ్ర - అమలాపురం : భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని అమలాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జనసేన పార్టీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు డి.యం.ఆర్.శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలాంకృతం చేసి, వందన గీతం పాడి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కేకుని కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను అధ్యక్షత వహించగా, సభా నిర్వహణ దళిత ఉద్యమ నేత ఇసుకపట్ల రఘుబాబు చేపట్టారు. అంబేడ్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకు వెళ్తూ సమాజ సేవలో భాగమైన దళిత నాయకులు డిబి లోకేకి, మోకాటి నాగేశ్వర రావుకి, యస్‌యస్‌ఆర్ భూపతికి, అమలదాసు బాబురావుకి, పుణ్యమంతుల రజనీకి దుశ్శాలువాతో సత్కరించి, డా బిఆర్ అంబేడ్కర్ జీవితకాల పురస్కారాన్ని ముఖ్య అతిథి డియంఆర్ శేఖర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం డియంఆర్ శేఖర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను గౌరవిస్తూ రాజకీయ పార్టీని నడుపుతున్న అతి కొద్దిమంది నాయకుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వేంకటేశ్వర రావు, గౌరవ అతిథులుగా 4వ వార్డు కౌన్సిలర్ పడాల శ్రీదేవి విచ్చేశారు.

చంద్రబాబు సభకు భారీగా తరలి వచ్చిన మహిళలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు గుడివాడలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి గురువారం ఉమ్మడి కృష్ణజిల్లాలో 2వ రోజు గురువారం కార్యక్రమా నికి గుడివాడలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుడివాడలోని పామర్రురోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు రోడ్లన్ని పసుపు జెండాలు, తోరణాలతో మునిగిపోయాయి. గుడివాడ నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, టిడిపి నాయకుడు ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాములు చంద్రబాబు సభను జయప్రదం చేసేందుకు జనసమీకరణను అధిక సంఖ్యలో పాల్గొనేలా చేశారు. యువత బైకు ర్యాలీ, డిజెలతో పట్టణమంతా మారుమోగాయి. స్థానిక నెహ్రూచౌక్‌లో అత్యధిక సంఖ్యలో మహిళాలు చంద్రబాబు కోసం బారులు తీరారు.

దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్రఅని, కొత్త భారతావనిని నిర్మించడంలో తమవంతు కృషిని, నిజాయితీగా, అత్యంత అంకితభావం తో తమ విధులను నిర్వర్తించేలా కొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కృషి చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కోరారు.రోజ్‌గార్ మేళా-మెగా జాబ్ మేళా యొక్క 4వ విడతను గురువారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ వెంట్‌లో 258 మందికి కొత్త రిక్రూట్‌మెంట్ లెటర్‌లు అందజేశారు. ముందుగా కేంద్రమంత్రి తో కలసి డివిజనల్ మేనేజర్ శివేంద్ర మోహన్, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి వేదికపైకి చేరుకుని రోజ్‌గార్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా ప్రధాని మోదీ రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 71000 మంది అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన కేంద్ర ప్రభుత్వ నియామకాలను అభినందించారు. అవకాశం పొందిన వారి జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినం దుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. 10 లక్షల మంది నిరుద్యోగ యువతను వివిధ ప్రభుత్వ రంగాలలో మిషన్ మోడ్‌లో నమోదు చేయడమే మా ప్రభుత్వం యొక్క ప్రధాన ప్రాధాన్యత అన్నారు. గ్రూప్-సి,డి పోస్టులలో రిక్రూట్‌మెంట్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించటంలేదన్నారు. యువత కేవలం ఉద్యోగంగా పరిగణించకుండా మన దేశాల తోటి పౌరులకు సేవ చేసే అవకాశంగా భావించాలని సూచించారు.దేశంలో ప్రభుత్వ సేవ చేయడానికి నిబద్ధతతో 'కర్తవ్య పథాన్ని' గుర్తుంచుకోవాలని యువతకు సూచించారు.అనంతరం వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో కొత్తగా రిక్రూట్ అయిన వారికి నియామక పత్రాలను అందించారు.డిఆర్ఎం శివేంద్ర మోహన్ మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం విజయవాడ డివిజన్‌కు గర్వకారణమన్నారు. ఉజ్వల మైన, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం నియమితులైన వారిని అభినందించారు. రైల్వేలు, పోస్టులు, టెలికమ్యూనికేషన్స్, లేబర్ & ఎంప్లాయ్‌మెంట్ ఇతర విభాగాలకు చెందిన 258 కొత్త రిక్రూట్‌మెంట్‌లకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. రోజ్‌గార్ మేళా యువతకు శ్రేయస్సు-అభివృద్ధి యుగానికి నాంది పలుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎమ్ ఎమ్. శ్రీకాంత్(ఆపరేషన్స్) ఇతర కేంద్ర,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రోల్ అధికారులను (ఈఆర్వోలను) ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి ఎంకే మీనా గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితాలలో మార్పులు చేర్పులు, ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులు ముద్రణ, పంపిణీ, ఎన్నికల పిటిషన్ల పరిష్కారం, ఓటర్ల జాబితాలపై క్లైములు అభ్యంతరాలు వాటి పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో 2023 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం తుది జాబితా ప్రకారం 14,61,634 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో కొత్తగా నమోదైన ఓటర్లకు సంబంధించి 38 వేల ఫోటో గుర్తింపు కార్డులు ముద్రించి పంపిణీ చేసినట్లు తెలిపారు .వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డీఆర్ఓ. ఎం వెంకటేశ్వర్లు, వివిధ అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈఆర్వో లుగా ఉన్న ఆర్డీవోలు పద్మావతి, ఐ కిషోర్, డీఎస్ఓ పార్వతి, ముడ విసి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపర్నెంట్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.